
కోస్గి తిమ్మనబావి శివాంజనేయస్వామి ఆలయంలో భక్తుల క్యూ


సింగారంలో స్వామివారికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు


మాగనూర్ రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొత్తపల్లిలో మల్లికార్జున స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

క్లుప్తంగా

శ్రీశైలానికి బయలుదేరిన శివమాలధారులు



కొత్తపల్లి: మండలకాలం పాటు శివమాలధారులు బుధవారం మహాశివరాత్రి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రానికి చెందిన శివభక్తులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు విశ్వనాథ్ రెడ్డి, చెన్నయ్య, వెంకట్‌రాములు, అల్లి రాజు స్వాముల సమక్షంలో ఇరుముడి కట్టుకొని 20 మంది శివస్వాములు శ్రీశైల పుణ్య క్షేత్రానికి వెళ్లారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



మక్తల్: పట్టణంలోని బీసీ కాలనీలో బుధవారం ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి అఖిలపక్షం నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, నీలప్ప, బాల్‌రాంరెడ్డి, శ్రీధర్, డాక్టర్ శ్రీరాములు, మొగులప్ప, రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత రాజుల ఆశిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చిన్న హన్మంతు, నాగప్ప, శంకర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా జల్దిబిందె సేవ



మరికల్: మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో గ్రామస్తులు బుధవారం ఘనంగా జల్దిబిందెసేవ కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామ శివారులోని బావి నుంచి ఊరేగింపుగా వెళ్లి జల్దిబిందెతో భజనలు చేసుకుంటు ఈశ్వరాంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ధన్వాడ: మండల కేంద్రం శివారులో ఉన్న భరత గడ్డపై వెలసిన వేంకటేశ్వరస్వామికి శివరాత్రి సందర్భంగా యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్టపైకి వెళ్లేందుకు సరైన దారిలేక దూప దీప నైవేద్యానికి స్వామివారు నోటుకోవడం లేదని హిందువాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వం స్పందించి దేవాలయానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, కావలి రాజు, కురుమూర్తి యాదవ్, తిరుమలేష్‌గౌడ్, సతీష్, బాలరాజు పాల్గొన్నారు.

బిడ్డకు జన్మనిచ్చిన తొమ్మిదో తరగతి విద్యార్థిని

మద్దూరు: మండలంలోని ఓ తండాకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. విద్యార్థిని తల్లిదండ్రులు ముంబైకి వలస వెళ్లగా.. తన నాన్నమ్మ వద్ద ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేదని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ముంబై నుంచి గ్రామానికి వారం రోజుల క్రితం వచ్చారు. అయితే విద్యార్థినికి థైరాయిడ్ సమస్య ఉండటంతో వారు కూడా ఎక్కువగా పట్టించుకోలేదు. బుధవారం ఒక్కసారిగా కడుపు నొప్పి రావడంతో ద్విచక్ర వాహనంపై మద్దూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకువచ్చారు. ఆస్పత్రిలోని బాత్‌రూంలోకి వెళ్లిన విద్యార్థిని.. అక్కడే మగబిడ్డకు జన్మనిచ్చింది. వెంటనే డాక్టర్ రహీం వైద్యసేవలు అందించారు. బాలిక శిశువుకు జన్మనిచ్చిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు శిశువుని వదిలేద్దామని నిర్ణయానికి వచ్చారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో ఉన్న వారితో పాటు చాలా మంది అక్కడికి వచ్చి శిశువుని ఇవ్వాలని అడగడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. తల్లీబిడ్డను మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలిస్తామని డాక్టర్ తెలిపారు. కాగా, అదే తండాకు చెందిన ఓ యువకుడి కారణంగా విద్యార్థిని గర్భం దాల్చినట్లు తెలిసింది.

హరహర మహాదేవ..

కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

- శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- శివుడికి పూజలు చేసి ఉపవాస దీక్ష మొదలు


మక్తల్లో జ్యోతిర్లింగాలకు పూజలు చేస్తున్న భక్తులు


మక్తల్ కుంభేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

సాక్షి, నెట్‌వర్క్: నారాయణపేట పట్టణంలో బరంబావి శివాలయం, లింగయ్య దేవాలయం, సివిల్ లైన్ శివలింగేశ్వర స్వామి ఆలయాలు శివ నామస్మరణలతో మార్మోగాయి.పలు ఆలయాల్లో రాత్రి భక్తుల జాగరణ కోసం అఖండ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పరిమళపురం లక్ష్మీగణపతి ఉమామహేశ్వర దేవాలయంలో శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు.

■ నారాయణపేట మండలంలోని సింగారం ఈశ్వర్ మందిర్, మల్లికార్జున స్వామి దేవాలయం, బైరంకొండ శివాలయం, జిలాల్‌పూర్ కర్రెప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి పల్లకీ సేవ, రథోత్సవం నిర్వహించారు. కొల్లంపల్లి, కోటకొండ, తిర్మలాపూర్, బండగొండ, బొమ్మన్‌పాడు, అప్పిరెడ్డిపల్లి, శేర్నపల్లిలో వేడుకలు చేపట్టారు.

■ ధన్వాడ మండలంలోని దేవాలయాలు కిటకిటలాడాయి. కంసాన్‌పల్లి రోడ్డులో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. వృదమల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.

■ దామరగిద్ద మండలంలోని మద్దెల్‌బీడ్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. మండలంలోని ఆశన్‌పల్లి, దామరగిద్దలో పల్లకీ సేవ శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. ■ కోస్గి పట్టణంలో భక్తులు 'హరహర మహాదేవ..శంభో శంకర' అంటూ ముక్కంటి దర్శనం కోసం బారులు తీరారు. ముక్తిపాడ్ పార్వతీశ్వరాలయం, తిమ్మనబావి శివాంజనేయ స్వామి ఆలయం, శ్రీలక్ష్మీవేంకటేశ్వర, శివసాయి, అయ్యప్ప ఆలయం, ఇంద్రనీలేశ్వరాలయం పూజలు నిర్వహించారు.

■ మక్తల్ పట్టణంలో మల్లికార్జున స్వామి ఆలయం, వాసవికన్యకా పరేశ్వర ఆలయం, ఉమమహేశ్వరుడి ఆలయం, కుంబేశ్వర ఆలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. శ్రీపడమటి ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి ప్రపత్తులతో భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు.

■ మద్దూరు మండల కేంద్రంలో కాచువాగు శివాలయం, నీలకంఠస్వామి దేవాలయాల్లో అభిషేకం, పూజలు నిర్వహించారు. రెనివట్ల, నాగిరెడ్డిపల్లి, పల్లెర్ల, నందిపాడ్ గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు.

■ ధన్వాడ మండల కేంద్రంలోని కంసాన్‌పల్లి రోడ్డులో శివాలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. సోలార్‌ప్లాంట్ వద్ద ఉన్న శివాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ కొత్తపల్లి మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో మూడో రోజు విగ్రహాల ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ స్థాపన చేశారు. కొడంగల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

■ మాగనూర్ మండల కేంద్రంలో రామలింగేశ్వరుడి ఆలయంలో భక్తులు పోటెత్తారు. శివమాలధారులు శ్రీశైలం మల్లన దర్శనం పూర్తి చేసుకుని వచ్చి గురువారం ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

■ నర్వ పెద్దకడ్మూర్, లంకాల్, రాంపూర్, ఉందేకోడ్, పాథర్చేడ్, రాయికోడ్, కల్వాల్ శివాలయాల్లో పంచామృతాభిషేకాలు, బిల్వార్చన, మహన్యాస రుద్రాభిషేకాలు నిర్వహించారు.

■ ఊట్కూరు, పులిమామిడి, నిడుగుర్తి, పెద్దజట్రం గ్రామాల్లో దేవాలయాలు ముస్తాబు చేసి, రుద్రాభిషేకం చేశారు.

■ మరికల్ మండలంలో ఉపవ్యాస దీక్ష చేపట్టిన భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.మండల వ్యాప్తంగా శివాలయలు భక్తులతో కిటకిటలాడాయి.


ధన్వాడలో పాలు, పండ్లు పంపిణీ చేస్తున్న హిందువాహిని యువకులు


బైరంకొండలో స్వామివారి రథోత్సవం


మక్తల్‌లో మల్లికార్జునస్వామి అలంకరణ


మరికల్ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొత్తపల్లిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


ధన్వాడ సోలార్‌ప్లాంట్ వద్ద శివాలయంలో భక్తుల రద్దీ


మక్తల్‌లో అభిషేకం చేస్తున్న భక్తులు


నారాయణపేటలో లింగయ్య గుడి వద్ద బారులు తీరిన భక్తులు


నారాయణపేటలో..


మక్తల్ ఉమామహేశ్వర ఆలయంలో భక్తుల అభిషేకం


మద్దూరులో నీలకంఠస్వామికి భక్తుల పూజలు

వైభవంగా దత్తాత్రేయస్వామి రథోత్సవం

- పోటెత్తిన భక్తులు

మక్తల్: మండలంలోని పస్పుల గ్రామం దగ్గర కృష్ణానది ఒడ్డున వెలసిన శ్రీవల్లభాపురం దత్తాత్రేయ స్వామి రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం నుంచి స్వామిని రథోత్సవంపై కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి రథాన్ని లాగి ప్రారంభించారు. వేలాది మంది భక్తుల కోలాహలం మధ్య రథం ముందుకు లాగారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దత్తప్ప, కార్యదర్శి రామలింగారెడ్డి పాల్గొన్నారు.


పస్పులలో రథోత్సవం లాగుతున్న భక్తులు

దుండగులను గుర్తించాలి

మరికల్: మండల కేంద్రంలోని పెద్దచెరువు కట్టమైసమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు హరీష్, వెంకటేష్‌గౌడ్, నర్సింహులు, కొండప్ప అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మరికల్‌లో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని, అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం వెనక ఎవరికుట్ర ఉందో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి నిఘా పెట్టాలని సూచించారు.

ఘనంగా సిద్దేశ్వరస్వామి ఉత్సవాలు


ఆలయం చుట్టూ శివపార్వతులు పల్లకీ సేవ


సిద్దేశ్వరస్వామి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

మద్దూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులో వెలసిన సిద్దేశ్వరస్వామి ఉత్సవాలు శివరాత్రి పర్వదినం రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే గణపతి హోమం, రుద్రహోమం, గాయత్రి హోమంతో పాటు 108 కలశపూజ బాలప్పస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి పల్లకీ సేవ ఊరేగింపుగా సిద్దేశ్వరాలయం వరకు నిర్వహించారు. ఈ ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆలయానికి మద్దూరు, పల్లెర్ల, చింతల్‌దిన్నె, దమ్‌గ్నాపూర్ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం ఆలయ కమిటీ తరుపున అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పశువుల సంత కోసం స్థల పరిశీలన

మక్తల్: పట్టణ సమీపంలో కాటన్‌మిల్ దగ్గర పశువుల సంత ఏర్పాటు కోసం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. మక్తల్ పశువుల సంత నిర్వహించడానికి స్థలం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేను కోరగా వెంటనే స్పందించి కాటన్‌మిల్ దగ్గర ఉన్న స్థలం చూసి, సంత కోసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


మక్తల్‌లో పశువుల సంత కోసం స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

వీరసావర్కర్‌కు నివాళి

నారాయణ పేట టౌన్: వినాయక్ దామోదర్ వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, బీజేపీ నాయకులు పట్టణంలోని సావర్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. జిల్లా వీహెచ్‌పీ అధ్యక్షులు డా.రాంబాబు మాట్లాడారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఎందరికో ఆదర్శంగా నిలిచి ధైర్యశాలి వీరసావర్కర్ అని కొనియాడా రు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తాను చనిపోతూ.. నేత్ర దానం


ఎం రఘువీర్(ఫైల్)

ఊట్కూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఎం రాఘువీర్ (54) తాను చనిపోతూ మరొకరికి నేత్ర దానం ద్వారా చూపును ప్రసాదించిన సంఘటన బుధవారం ఊట్కూరులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఎం రాఘువీర్ ఈ నెల 11న తన స్నేహితుడు గొల్ల కృష్ణయ్య స్కూటీపై ఇరువురు మక్తల్ పట్టణానికి వెళ్తుండగా, కొండూరు గేటు సమీపంలో వాహనం అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో మహబూబ్‌నగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రాఘువీర్ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడు ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు నేత్రదానం చేస్తానని గతంలో పేరు నమోదు చేయించారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు ఎల్‌వీ ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్‌కు సమాచారం ఇవ్వడంతో వైద్యబృందం వచ్చి నేత్రాలను తీసుకెళ్లారు. తాను చనిపోతూ నేత్రదానం ద్వారా మరొకరికి చూపు ప్రసాదించడంపై పలువురు కొనియాడారు.

'ఆటోవాలా' బతుకు భారం

- పల్లెల్లో పెరిగిన ఆటోలు
- ఉచిత బస్సుతో ఆటోల వైపు చూడని మహిళలు
- రోజుకు రూ.500 రాని పరిస్థితి


మరికల్‌లో ప్రయాణికుల కోసం నిలిచిన ఆటోలు

మరికల్: వారందరు రెక్కడితే కాని డొక్కాడని కుటుంబంలో పుట్టిన వారే. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక మధ్యలోనే చదువులకు స్వస్తి పలికి బతుకు బండిని ముందుకు లాగేందుకు ఆటో డ్రైవర్లుగా మారారు. కానీ మారుతున్న కాలనుగుణంగా ఆటోలు పెరగడమే కాకుండా ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఏడాదికి పైగా ప్రయాణికులు లేక వారి కష్టాలు అధికమవుతున్నాయి. గతంలో రోజుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు సంపాదించే వారు. ప్రస్తుతం పెరిగిన డిజిల్ ధరలు, ఉచిత బస్సుల కారణంగా రోజుకు రూ.500 కూడా రాని పరిస్థితి ఏర్పడింది. మరికల్ మండల కేంద్రం చుట్టూ 20 గ్రామాలున్నాయి. ప్రతి గ్రామంలో 5 నుంచి 12 ఆటోలున్నాయి. సరైన బస్సు సౌకర్యం లేక ప్రతినిత్యం వివిధ గ్రామాల నుంచి మరికల్‌కు ప్రయాణికులను తరలిస్తూ జీవనం సాగిస్తున్నారు. డిజిల్ ధరలు పెరగడంతో ఆటో డ్రైవర్లకు రోజు వారి కూలి కూడా రావడం లేదు.

ఆటోకు సంబంధించిన ఇన్సురెన్స్, సీబుక్, ఎఫ్‌సీ, ఫిటినెస్, సర్టిఫికెట్, లైసన్స్ రెన్యువల్, పన్ను, తదితర పత్రాల్లో ఏ ఒక్కటి లేకున్నా రవాణా పోలీసుశాఖ అధికారులు కేసులు నమోదు చేసి రూ.10 వేల నుంచి రూ.20 వేల మధ్య ఖర్చు వస్తోంది. ఆటోలో వెళ్తున్న క్రమంలో ఏదైనా ప్రమాదం సంభవించి జరగరానిది జరిగితే ఆటో డ్రైవర్ నెత్తిన రూ.లక్షల భారం పడుతోంది.

ఉచిత బస్సుతో ప్రయాణికులు తగ్గారు..



ఉచిత బస్సు కారణంగా ఏడాదికి పైగా తమకు కష్టాలు అధికమయ్యాయి. 10 ఏళ్ల నుంచి మరికల్–కన్మనూర్‌కు ఆటోను నడిపిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నా. గతంలో రూ.వెయ్యి వరకు వచ్చేవి. ప్రస్తుతం ఉచిత బస్సు వల్ల రోజుకు రూ.300 నుంచి రూ.500 మధ్యన సంపదిస్తున్నా. ఒక్కో రోజు వంద రూపాయాలు కూడా రాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఉచిత బస్సు కల్పించడంతో రెండు నెలల నుంచి మహిళలు ఆటోలకు రావడం లేదు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవడం కోసం చర్యలు చేపట్టాలి.

– కుర్మయ్య, ఆటో డ్రైవర్

ఆటోలకు కిస్తులు కట్టలేకపోతున్నాం..



ఉచిత బస్సు సౌకర్యం వల్ల ప్రయాణికులు ఎక్కువ శాతం బస్సులోనే వెళ్తున్నారు. బస్సు లేని సమయంలో మాత్రమే ఆటోలను సంప్రదిస్తున్నారు. దీంతో ఆటోలకు కిస్తులు కట్టలేని పరిస్థితి దాపరించింది. మా బతుకులు బాగుపడాలంటే ఆటో డ్రైవర్లకు బ్యాంకులు ప్రత్యేక రుణాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– చింతలయ్య, ఆటో డ్రైవర్